www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 5 | సోమవారం | 09, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి ॥

## కొలువుదీరిన
# కొత్త మంత్రులు

- హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా, మంత్రులు,
- పలువురు ఎంఎల్‌ఎలు విస్తరణలో మాల, మాదిగ, బిసి వర్గాలకు చోటు
- నూతన మంత్రులు ముగ్గురూ అసెంబ్లీలో తొలిసారి అడుగుపెట్టిన వారే
- నేడు శాఖల కేటాయింపు?
- వివేక్‌కు విద్యాశాఖ, శ్రీహరి, లక్ష్మణ్ కుమార్‌లకు బిసి, ఎస్‌సి సంక్షేమ శాఖలు అప్పగించే అవకాశం

**హైదరాబాద్,జూన్8 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ జరిగింది. ఆదివారం రాజ్‌భవన్‌లో నూత న మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, శా సన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగా నే ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు. కాగా ఈ సారి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు చోటు దక్కుతుందని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతానికి ఎస్సీ, బీసీలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అధిష్టానం సూచించినట్లు తెలిసింది.

కొత్త మంత్రులతో పాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రునాయక్‌ను అ ధిష్టానం ఎంపిక చేసింది. మంత్రి వర్గ విస్తరణలో కాంగ్రెస్ సోషల్ ఇంజనీరింగ్ ఫార్ములాను అనుసరించింది. కొత్తగా ముగ్గురికి మంత్రివర్గంలో స్థా నం కల్పించారు. ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ, బీసీ ముదిరాజ్ కులం నుంచి ఒక్కొక్కరికి ఛాన్స్ ఇచ్చా రు. కాంగ్రెస్ నుంచి 15మంది ఎస్సి ఎమ్మెల్యేలు విజయం సాధించగా కొత్తగా అవకాశంఇచ్చిన వారితో కలుపుకుని నలుగురు ఉన్నారు. ఇప్పటికే మాల కమ్యూనిటీ నుంచి భట్టి విక్రమార్క, మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర



రాజనరసింహ ఉండగా కొత్తగా వివేక్ వెంకటస్వామి (మాల) అ డ్లూరి లక్ష్మణ్‌కు అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ నుం చి ఏడుగురు బీసీ ఎమ్మెల్యేలు గెలవగా ప్రస్తుతం ఇద్దరు బీసీ మంత్రులుగా ఉన్నారు. కొత్తగా ముదిరాజ్ వర్గానికి చెం దిన వాకిటి శ్రీహరికి మంత్రి వర్గంలో చోటు కల్పించడంలో బిసిల సంఖ్య మూడుకు చేరింది. ఎస్టిల విషయానికొస్తే ఇప్పటి ఆదివాసీల సామాజిక వర్గానికి చెందిన సీతక్క మంత్రిగా కొనసాగుతున్నారు. లంబాడీలకు అవకాశం కల్పించక పోవడంతో వారిని సంతృ ప్తి పరిచే విధంగా రామచంద్రు నాయక్ కు డిప్యూటీ స్పీకర్ గా అవకాశం ఇవ్వనున్నారు. కొత్తగా మంత్రిగా విస్తరణలో రెడ్డి కమ్యూనిటీకి ఛాన్స్ ఇవ్వలేదు. ఇప్పటికే ఆ సామాజిక వర్గం నుంచి ముగ్గురు మంత్రులుగా ఉన్నారు.

### కొత్త మంత్రులకు నేడు శాఖల కేటాయింపు

మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సోమవారం శాఖలను కేటాయించనున్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయిస్తారనే చర్చ జోరందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న శాఖలే వీరికి కేటాయిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా గడ్డం వివేక్ వెంకటస్వామికి విద్యాశాఖ, వాకిటి శ్రీహరికి బీసీ సంక్షేమ శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సాంఘీక సంక్షేమ శాఖ ఇస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఆదివారం సెలవు కావడంతో సోమవారం శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ప్రస్తుతం సీఎం దగ్గర హోంశాఖ, మున్సిపల్, విద్య, మైనారిటీ శాఖలు ఉన్నాయి. అయితే వీటిలో ఏవి ఎవరికి ఇవ్వనున్నారనే విషయం సోమవారం తేలనుంది.



## మంత్రి పదవులు దక్కని
# ఆశావహుల అలక

**సుదరన్‌రెడ్డి, మల్‌రెడ్డి వద్దకు కాంగ్రెస్ అగ్రనేతలు**


**పార్టీ పెద్దలను కలిసేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరణ, ఫోన్లు స్విచ్ఛాఫ్**

**మంత్రి పదవి దక్కకపోవడంతో అజ్ఞాతంలోకి మునుగోడు ఎంఎల్‌ఎ - తదుపరి అడుగులపై ఉత్కంఠ**

**హైదరాబాద్,జూన్8 (వార్త వేదిక సూర్య):** మంత్రివర్గ విస్తరణ అధికార కాంగ్రెస్ పార్టీలో చిచ్చురేపింది. మంత్రి పదవులు ఆశించి భంగపడిన నేతలను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. తమకు మంత్రిపదవులు ఇస్తామని అనేక సందర్భాలలో ఇచ్చిన హామీని అధిష్ఠానం నిలబెట్టుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్టీపై అలకవహించి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖం చాటేసారు. విస్తరణలో మంత్రి పదవి ఖాయమని చివరి దికా నమ్మించి తనను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి ఏకంగా రాజీనామాకు సిద్ధపడ్డారు. అలాగే మంత్రి పదవి ఆశించి భంగపడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పార్టీ పెద్దలను కలువడానికి నిరాకరించి తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాజీనామా చేస్తానని ఇదివరకే హెచ్చరించిన నేపథ్యంలో తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ప్రెస్‌మీట్ కూడా ఏర్పాటు చేసారు. మంత్రివర్గ విస్తరణ పార్టీలో అసమ్మతి సెగలు రేగడంతో అధిష్టానం వెంటనే అప్రమత్తం అయింది. ఒకవైపు రాజ్‌భవన్‌లో మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగుతుండగానే మరోవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హుటాహుటిని రాజీనామాకు సిద్ధపడిన సుదర్శన్‌రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మంత్రివర్గంలో ఇంకా మూడు ఖాళీలు ఉం డటంతో మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోటాలో మలి విడత విస్తరణలో తప్పకుండా అవకాశం కల్పిస్తామని, ఇది పార్టీ పెద్దలు ఇచ్చిన మాట గా సుదర్శన్‌రెడ్డికి నచ్చజెప్పారు. దీంతో సుదర్శన్‌రెడ్డి చల్లబడ్డారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వారు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు ఇళ్లకు కూడా వెళ్లిందుకు ప్రయత్నించారు. అయితే వారు తమ ఫోన్ల స్విచ్ చేసుకోవడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నారు. కాగా అంతకు ముందు మంత్రివర్గంలో అవకాశం లభించిన వివేక్ వెంకటస్వామి కూడా తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆహ్వానించడానికి వారి ఇంటికి వెళ్లగా ఆయన ఇంట్లో లేరని సమాధానం చెప్పినట్టు తెలిసింది. తమను కలువడానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరించడంతో వారికి సన్నిహితంగా ఉండే మంత్రుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తోన్నట్టు తెలిసింది.

## డిప్యూటీ స్పీకర్‌గా ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్

**2023లో తొలిసారిగా చట్టసభలో అడుగు**



**మహబూబాబాద్, జూన్ 8(వార్త వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్‌నాయక్‌ను శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవి వరించింది. వృత్తిరీత్యా వైద్యుడైన రాంచందర్‌నాయక్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్‌పై ఘన విజయం సాధించి తొలిసారి చట్టసభలో అడుగుపెట్టారు. 18 నెలలుగా ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్న రాంచందర్‌నాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవి దక్కడం.. మహబూబాబాద్ జిల్లాకు దక్కిన గౌరవమని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం బొమ్మకల్లు సర్పంచ్‌తండాకు చెందిన జాటోతు రాంచందర్‌నాయక్ ఉస్మానియా నుంచి ఎంబీబీఎసతో పాటు ఎంఎస్ సర్జన్ పట్టాలు పొందారు. సూర్యాపేటలో శివసాయి ఆస్పత్రి స్థాపించి, వైద్య సేవలందించారు. రాంచందర్‌నాయక్ సతీమణి ప్రమీల కూడా వైద్యురాలే. ఆమె గైనకాలజిస్టుగా వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. వైద్యుడిగా కొనసాగుతుండగా.. టీడీపీ అనుబంధ ఆరోగ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాంచందర్ నాయక్ 2006లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరఫున డోర్నకల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగి ఓటమి చవిచూశారు.

## చేప ప్రసాదం కోసం పోటెత్తిన రోగులు

**అరకొర ఏర్పాట్లతో ప్రజలకు ఇక్కట్లు**

**హైదరాబాద్,జూన్8 (వార్త వేదిక సూర్య):** ప్రతియేటా మృగశిర కార్తె ప్రారంభం సందర్భంగా బత్తిని కుటుంబం పంపిణీ చేసే చేప మందు ప్రసాదం కోసం ప్రజలు పోటెత్తారు. కానీ, ప్రభుత్వ యంత్రాంగం అరకొర ఏర్పాట్లతో రోగులు ఇబ్బందుల పాలయ్యారు. ఆదివారం జరిగిన చేప మందు పంపిణీలో అపశృతి చోటు చేసుకుంది. క్యూలో నిలుచున్న మెదక్ జిల్లాకు చెందిన రిటైర్డు ఉద్యోగి సత్యనారాయణ (75) అనే వృద్ధుడు గుండెపోటు రావడంతో కుప్పకూలాడు. నిర్వాహకులు వెంటనే అక్కడి వైద్య శిబిరానికి తరలించి సపర్యలు చేసినా, అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు 35 కౌంటర్లలో 1.50 లక్షల చేప పిల్లలు పంపిణీ చేశారు. బత్తిని అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వి.హన్మంతరావు, మధుయాష్కీలతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించి తొలుత చేప ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ 170 ఏళ్ల క్రితం దూద్‌బౌలిలో ప్రారంభమైన చేప ప్రసాదం పంపిణీ ఎంతో ప్రాధాన్యం సంతరించుకుని నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకుందన్నారు. చేప మందు పంపిణీతో ప్రజలకు బత్తిని కుటుంబం నిస్వార్థ సేవ చేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు భోజన వసతి, ఇతర ఏర్పాట్లు చేసిన స్వచ్ఛంద సంస్థలను



మంత్రి పొన్నం అభినందించారు. రాష్ట్ర మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్కో చేపపిల్లకు రూ.40 టోకెన్ జారీ చేశామని చెప్పారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు చేప ప్రసాదం కోసం వచ్చిన ఇతర రాష్ట్రాల ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, భోజన వసతి కల్పించి మానవత్వం చాటుకున్నాయి.



## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 8 (వార్త వేదిక సూర్య):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలం గాణ రాష్ట్రం రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆదివారం నాడు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి శుభా కాంక్షలు తెలియ చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన చూపుతున్న దిశా నిర్దేశం ఎనలేనిదని ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం నిత్యం శ్రమించే నాయకుడిగా చంద్రబాబు ఉన్నత స్థాయిలో పరిపాలన కొనసాగిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మాగంటి గోపీనాథ్‌కు కన్నీటి వీడ్కోలు

- గుండెపోటుతో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజాము కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎంఎల్‌ఎ
- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- సిఎం రేవంత్, పలువురు మంత్రుల నివాళి
- మాగంటి భౌతికకాయాన్ని చూసి విలపించిన కెసిఆర్
- పాడె మోసిన కెటిఆర్, హరీశ్‌రావు
- గోపీనాథ్ మృతి పట్ల చంద్రబాబు సహా ప్రముఖుల సంతాపం



**హైదరాబాద్,జూన్8 (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ కి చెందిన జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్(62) కన్నుమూశారు. గత మూడు రోజులుగా గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో ఆయన తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 5న ఇంట్లో ఉన్న సమయంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షిం చి, ఆయన కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు నిర్ధారించారు. వెంటనే సిపిఆర్ చేయడంతో గుండె స్పందించింది. అనంతరం నాడీ, రక్తపోటు సాధారణ స్థితికి రావడంతో ఐసియులో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు.అయితే, మా గంటి గోపీనాథ్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో కూడా పోరాడుతున్నారు. గుండెపోటుతో మూడు రోజులుగా చికిత్స పొందుతున్నప్పటికీ,ఆరోగ్యం విషమించడం తో ఆదివారం ఉదయం 5:45 గంటల ప్రాం తంలో తుదిశ్వాస విడిచారని వైద్యులు తెలిపారు. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మంత్రి కోమటిరెడ్డి సహకారంతో
# పెద్ద సూరారం గ్రామ అభివృద్ధికి కృషి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**పెద్దసూరారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**నల్లగొండ,జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మండలంలోని పెద్ద సూరారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో రూ.7లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణానికి, రూ.10 లక్షల వ్యయంతో వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్డు పనులకు నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** గుండ్లపల్లి మండలం ( డిండి ) సింగరాజు పల్లి కి చెందిన శ్రీ ప్రశాంతి - మల్లేష్ గార్ల కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బీ ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టి సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రావు సురేందర్ రావు రాజేష్. తిరుపతి మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట - బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**- కొండమల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు**

**దేవరకొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** బడిబాట కార్యక్రమం లో భాగంగా బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని కొండ మల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరావు కోరారు ఆదివారం నాడు గుడితండా



మరియు ఇస్లావాత్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బడిలో చేరిపించాలనికోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండ మల్లేపల్లి ఉపాధ్యాయులు కట్టేబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, సైదులు, గణేష్, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు

## వివాహ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జెడ్పి ఫ్లోర్ లీడర్ శోభ రాణి ఏవి రెడ్డి


**దేవరకొండ, జూన్ 8(వార్తా వేదిక సూర్య):** ఆదివారం నాడు పిఎ పల్లి (మండల హెడ్ క్వార్టర్స్‌లో కురాకుల పాపయ్య & పద్మ కుమార్తె (శిరీష & ముత్యాలు)ల వివాహ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరు



లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నల్గొండ జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ శోభ రాణి ఏవి రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** దేశ్ ముఖ్ కుంటా వాస్తవ్యులు యేకుల రాజారావు, విన్యాసమ్మ దంపతుల కుమారుడు ప్రజ్ఞ సాధన్ – రవళి వివాహ మహెూత్సవంలో పీసీసీ సభ్యులు, పిఎసిఎస్ ఛైర్మన్ డాక్టర్ దూదిపాల



వేణుధర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా ఆయనతో కలిసి రాంరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ, యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, యేకుల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మొయిన్ పాషా తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు

**దేవరకొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** ఆదివారం దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతమ బుద్ధుని ఆశయాల సాధకుడు జ్యోతిరావు పూలే అనుచరుడు బహుజన మేధావి అంబేద్కర్ రిస్ట్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏకుల రాజారావు– ఇన్యాసమ్మ దంపతుల



కుమారుడు డాక్టర్ (మెడికల్ ఆఫీసర్) ప్రజ్ఞాసాధన – రవళి (పంచాయతీరాజ్ ఏఈ) వివాహం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో బౌద్దిస్ట్ ప్రముఖ అంబేద్కర్ వాది బహుజన మేధావి రేంజర్ల రాజేష్ చే బౌద్దిస్ట్ మ్యారేజి నిర్వహించడం జరిగింది.

వివాహా మహెూత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మాల మహానాడు జాతీయ ,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు, పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మేధావులు బహుజన సంఘ నాయకులు, ఉద్యోగస్తులు డాక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చిట్యాల మండలము ఉరుమడ్ల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి మహాకుంభాభిషేక కార్యక్రమంలో నల్గొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు పాల్గొన్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





## ఫించన్లు,సన్నబియ్యం వస్తున్నాయా అవ్వలు.. అంటూ గ్రామస్తులను పలకరింపు

### పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలి

**కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంపై చల్లని చూపు ఉండాలి. ఆరోగ్య తెలంగాణ, అవినీతి అంతం, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంపై ఉండాలని శ్రీపోచమ్మ తల్లిని



మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, వేడుకున్నారు.
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కేఎల్ఆర్, మాట్లాడుతూ... గ్రామస్తులంతా కలిసి గుడి నిర్మాణంతోపాటు అమ్మవారి విగ్రహం ప్రతిష్టించటం సంతోషమన్నారు.
ప్రతీ బిడ్డపై శక్తిరూపిణి ఆశీస్సులు ఉండి యువతకు ఉద్యోగ, ఉపాధి దొరికేలా చూడాలని కిచ్చెన్న వేడుకున్నారు.
కల్యాణం, బోనాలను గ్రామస్తులంతా కలిసి ఓ పండుగలా జరుపుకోవటం పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు లక్ష్మారెడ్డి.
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,పై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ని ఘనంగా సన్మానించారు.

## మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పెద్ద సూరారం గ్రామ అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని స్పష్టం చేశారు. పెద్దసూరారం గ్రామంలో అన్ని కాలనీలలో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దరం జరుగుతుందని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పలువురి లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తంతెనపల్లి రామలింగం, ఏడుదొడ్ల కొండల్ రెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి,గుండె వెంకన్న, ముసుకు బిక్షం, కోట్ల జలంధర్ రెడ్డి, ఎర్రమాద మోహన్ రెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

**నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ జూన్ 8(వార్త వేదిక సూర్య):** పార్టీ సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారనిఆయన మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు సుంకె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు



## అమ్మ

అమ్మ కోసం ఒక రోజు చాలదు.
కన్నీటి కమ్మదనం నీవిచ్చిన ప్రేమలో
కలలై పూస్తున్నాయి మనసు కోణంలో
నీ చేయి పట్టి నడిచిన చిన్ని దారులు
ఈరోజు జీవితానికి వెలుగు బాటలు
నీ చిరునవ్వు ఒక పాఠం
త్యాగం ఒక మహా గ్రంథం
వేణువుల నాదమే నీ పలుకుల స్వరం
వేదాల సారం నీ మధుర భాషణం
అడుగడుగున నీవిచ్చిన ఆశలు
ఆపదలో మమ్ము ఆదుకున్న నిచ్చెనలు
నీ ప్రేమ మాటలే మాకు శాసనం
నీ దీవెనలే మాకు శాశ్వతం
నిశ్శబ్దంగా యుగాలు గడిచినా
నీ అడుగులే మాకు మార్గదర్శనం
వేదాలకు అందనిది నీ విశేషం
ఎంత వర్ణించినా నీ ప్రేమ సశేషం
వేడి కన్నీటి వానలే నీ త్యాగం
వేణి వలె సాగే నీ జీవన రాగం
తల్లి నీడే చల్లని తరంగం
తల్లి పలుకే జీవన సాగరం



**- నన్నూరి రఘుపాల్ రెడ్డి**
స్కూల్ అసిస్టెంట్( తెలుగు)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంతంగి.
మండలం చౌటుప్పల్. జిల్లా. యాదాద్రి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183









## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన చలపర్తి గ్రామస్థులు

**దుగ్గొండి, జూన్ 8 (వార్త వేదిక సూర్య):** దుగ్గొండి మండలం చలపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్ల నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు పొందిన 15 మంది లబ్ధిదారులు భూమి పూజ చేసి ముగ్గు పోయటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని,పేదల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న మన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు..

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు:**

1.కోటగిరి విజయ 2. కోల కవిత 3. కోల అక్షిత 4. రడం మమత 5. కక్కెర్ల ఉమా 6. నల్ల సాధన 7. మొలంగూరి నాగమణి 8. సార కవిత 9. గాడ్ల కోమల 10. ఉల్లేరవు సంపత్ 11. ముదురుకోల సారయ్య 12. ఉల్లారావు మల్లికాంబ 13. ఉల్లే రావు లలిత 14. కనుకుల రజిత 15. జను సరిత.

ఈ కార్యక్రమంలో చలపర్తి గ్రామ అధ్యక్షుడు నల్ల యాదవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్న ప్రమోద్, మాజీ ఉపసర్పంచ్ కోటగిరి భాస్కర్, ఉపాధ్యక్షులు మేడిది రాజు, కొడ్ల అశోక్, దండు సంపత్, కోటగిరి శంకరయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## చార్ధామ్ తీర్థయాత్ర పూర్తి చేసిన మైలర్‌దేవ్‌పల్లి బీజేపీ లీడర్ రమేష్ రెడ్డి

### నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డికి ప్రసాదం అందజేత

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 8 (వార్త వేదిక సూర్య): చార్ధామ్ యాత్రను విజయవంతంగా ముగించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌కు చేరుకున్న భారతీయ జనతా పార్టీ సీనీయర్ లీడర్ రమేష్ రెడ్డి, తన దైవాంఛ సంభూతుడైన రాజేంద్రనగర్ నియోజకవర్గ భాజపా ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డికి తీర్థయాత్ర ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యంగా ఉండి, అష్టైశ్వర్యాలతో చల్లగా జీవించాలంటూ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ తీర్థయాత్రను ఎంతో ప్రత్యేకంగా భావిస్తున్నామన్నారు.ఎందుకంటే ఇది కేవలం ఆధ్యాత్మిక ప్రయాణమే కాకుండా, ప్రజల మనోబలాన్ని, ఆరోగ్యాన్ని, మరియు సామాజిక సాన్నిహిత్యాన్ని పెంపొందించే పుణ్యకార్యం అని పేర్కొన్నారు. ప్రతి పుణ్యక్షేత్ర దర్శనం వారి జీవితంలో ఒక కొత్త దిశను, శక్తి, సాన్నిధ్యాన్ని తీసుకువచ్చే అవకాశం ఇస్తుందంటూ ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యాత్ర ద్వారా ప్రజల కలసి పనిచేసే సామర్థ్యం మెరుగుపడతుందని అన్నారు. అటువంటి ఆధ్యాత్మిక అనుభవాలు వారందరినీ మరింత సమాఖ్యముగా మార్చగలవని ఆయన విశ్వసిస్తున్నామన్నారు.

## జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సేవలు మరువలేనివి

### - డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్


మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 8 (వార్త వేదిక సూర్య): కీర్తిశేషులు, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంపై రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో



బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి, నిమిషం నిశ్శబ్దంగా నివాళులు అర్పించారు. మాగంటి గోపీనాథ్ ప్రజలతో మమేకమై పనిచేసిన ప్రజాసేవకులు. ఆయన చేసిన సేవలు మరువలేనివి. పార్టీకి అందించిన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతుంది,అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేవుడు గోపీనాథ్ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, జి. రాజు, ఉప్పల్ శీను, కార్తీక్, భాస్కర్ నేత , భూదేవి, సరితా, మహేష్ నేత, సునీల్, రాజ్ కుమార్, బొంబాయి రవి, తిమ్మప్ప, మల్లేష్, రాజు, అమృతమ్మ, మైబమ్మ, శివారెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 8 (వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి వార్త తెలుసుకున్న వెంటనే ఆయన నివాసానికి వెళ్లిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ , గోపీనాథ్ పార్థివ దేహానికి ఆదివారం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...టిడిపి హయాంలో నుంచీ బీఆర్ఎస్ వరకు మాగంటి గోపీనాథ్ తో నాకు ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. ఆయన మరణం పట్ల



వ్యక్తిగత నష్టంగా భావిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలి అని అన్నారు. మాగంటి గోపీనాథ్ మృదుస్వభావి, ప్రజలతో మమేకమై సేవలందించిన నాయకుడిగా గుర్తించబడతారని ఆయన పేర్కొన్నారు.

## మాగంటి గోపీనాథ్ మరణం తీరనిలోటు

### నివాళులర్పించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, జూన్ 8 (వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లిహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ మరణం చాలా బాధాకరామని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే వారి నివాసానికి చేరుకొని ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ... 3 సార్లు వరసగా ఎమ్మెల్యే గా విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కృషిచేశారని కొనియాడారు. ఆయనా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఆమె వెంట స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కష్టజీవుల రాజ్యం ఎర్రజెండాతోనే సాధ్యం

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

### ఘనంగా సిపిఐ పార్టీ బాలాపూర్ మండలం 6వ మహాసభ

మహేశ్వరం, జూన్ 8 (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం పాలపూర్ మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా ముకుందం, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్నిక సిపిఐ పార్టీ బాలాపూర్ మండల సహాయ కార్యదర్శిగా జాటోత్ రెడ్యా నాయక్ ఎన్నిక భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల 6వ మహాసభ హెూలీయ దాసరి సంక్షేమ సంఘం భవన్ లెనిన్ నగర్ లో ఘనంగా నిర్వహించారు... సిపిఐ పార్టీ మండల మహా సభ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఎగరవేశారు.మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, మాట్లాడుతూ బాలాపూర్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని ప్రజల సమస్యల పరిష్కారం ఎజెండాగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని కష్టజీవుల రాజ్యం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని అన్నారు, పెట్టుబడిదారీ సమాజంలో తీవ్ర అసమానతలు పెరిగిపోతున్నాయని అసమానతలు లేని సమాజం కష్టజీవుల శ్రామికుల సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమని దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమాయక ఆదివాసి గిరిజనులపై అత్యాకాండ



కొనసాగిస్తుందని మావోయిస్టులు చర్చలకు ఆహ్వానించిన నేపథ్యంలో వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.... పాలకవర్గాలు ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా పనిచేయడం లేదని బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని మహాసభలో పిలుపునిచ్చారు.



అనంతరం సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కౌన్సిల్ ను 15 మంది సభ్యులతో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శిగా ముకుందం, చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా జాటోత్ రెడ్యానాయక్ కౌన్సిల్ సభ్యులుగా పిచ్చిరాజు, డేరంగుల శంకరయ్య, జాజాల అంజయ్య, శివ , బండ యాదమ్మ యాదవ్, రమా పాండు నాయక్, వీరస్వామి, కౌసల్య, దేవయ్య, రమేష్, మిరియాల లక్ష్మమ్మ, పద్మ, రమావత్ శత్రు నాయక్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అలయ్ బలయ్ కమిటీ ఆధ్వర్యంలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ

# ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

చందానగర్, జూన్ 8, (వార్తా వేదిక సూర్య):
మాదాపూర్ శిల్పకళా వేదిక లో బండారు దత్తాత్రేయ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రాసిన వారి ఆత్మకథను "ప్రజల కథే నా ఆత్మకథ " శీర్షికన పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం అలయ్ బలయ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు వెంకయ్య నాయుడు రామ్నాథ్ కోవింద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, జిష్ణుదేవవర్మ తదితర ప్రముఖులు ఈ పుస్తకావిష్కరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని బండారు దత్తాత్రేయ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బండారు దత్తాత్రేయ జీవితం ఆదర్శనీయమని ఒక ఆచరణాత్మకమని అన్నారు. బిజెపి పార్టీ తరఫున అనేక పదవుల అలంకరించిన ఆయన ప్రజల పక్షాన ఒక ఎత్తైన శిఖరమై ప్రజల కొరకు కొండంత అండగా నిలిచిన గొప్పనాయకుడు అన్నారు. ప్రముఖుల జీవిత చరిత్రలు నేటి యువతకు ఆదర్శమని




అలాంటి చరిత్ర మరొకటి ఈ "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవాకర్త బాలల అశోక్ , గోకుల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నేర్పు శ్రీధర్ యాదవ్, గొర్రెల మేకల కాపరుల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భేరి



చంద్రశేఖర్ యాదవ్, కేంద్ర రాష్ట్ర మంత్రివర్యులు గవర్నర్‌లు అలయ్ బలయ్ టీం సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులకు పెద్ద ఎత్తున పాల్గొని గౌరవ బండారు దత్తాత్రేయకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీర సైనికుడిని ఘనంగా సన్మానించిన అందెల శ్రీరాములు యాదవ్

### సైనికుల త్యాగాలను గౌరవించడం మనందరి బాధ్యత అందెల

మహేశ్వరం, జూన్ 8 (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సి ఎన్ రెడ్డి,కాలనీ వాస్తవ్యులు, వీర సైనికుడు వెంకట స్వామి,ఇటీవల మన త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశ సరిహద్దుల్లో సేవలు అందించి తిరిగి వారి ఇంటికి చేరుకున్న సందర్భంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు,వెంకటస్వామి, నివాసానికి వెళ్లి వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మన దేశానికి అత్యంత అవసరమైన సమయాల్లో సైనికుల యొక్క త్యాగం, ధైర్యం మరియు శౌర్యాన్ని గుర్తించడమే కాదు, వారు చేసిన సేవలను ప్రజలందరికీ గుర్తు చేస్తూ వారిని గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, కాలనీవాసులు చెట్టి చైతన్య, మూడవత్ వినయ్, ధారా సంతోష్, ఎం రామలింగం, శ్రీనివాస్, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సిద్ధాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ మహారాజ్ ఆశయాల పరిరక్షణకు ప్రజలు కట్టుబాటు అవసరం

### - బీజేపీ నేత చేడం వెంకటరమణ గుప్తా


మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 8 (వార్త వేదిక సూర్య):
హిందూ సామ్రాజ స్థాపనకు 352 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆదివారం మైలార్ దేవ్ పల్లిలో హిందూ సామ్రాజ దినోత్సవ వేడుకలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు చేడం వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ... 1674లో జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు రాయగఢ్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్‌గా పట్టాభిషేకం జరిగింది. అందుకే ఈ రోజును హిందూ సామ్రాజ దినోత్సవం'గా ఘనంగా జరుపుకుంటున్నాం,అని పేర్కొన్నారు. అలాగే ఆయన శివాజీ మహారాజ్ జీవితాన్ని ప్రస్తావిస్తూ, తల్లి జీజియాబాయి చిన్నతనం నుంచే శివాజీకి ధర్మం, న్యాయం, యుద్ధతంత్రం వంటి విలువలు నేర్పించారు. ఇల్లు ఆయనకు పాఠశాలగా, తల్లి గురువుగా మారింది. శివాజీ ఒక గొప్ప సనాతన ధర్మ పరిరక్షకుడు మరియు గెరిల్లా యోధుడు, అన్నారు. బాబుల్ రెడ్డి నగర్ దీన్ దయాళ్ శాఖలో కూడా




ఈ దినోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చార్మినార్ బాగ్ నుంచి రాజు వక్తగా హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర్ కార్యవహ లాల్ యాదవ్, సహ కార్యవహ మల్లేష్, స్వయంసేవకులు, బీజేపీ నాయకులు సంతోష్ గౌడ్, బొమ్మరాజు నరసింహ, పల్లపు జగన్, సురేష్, శ్రీరామ్, భాస్కర్, కొవ్వకుల బాబు, కిరణ్, రమేష్ రెడ్డి, రాజలింగం, చందు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, జూన్ 8 (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరియు మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమొని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్,



బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కడారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమొని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురూజని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్,



నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు(ఎం) జూన్ 08 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తువుల ముత్తమ్మ,పల్లెపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ అత్తమ్మ బుగ్గ లచ్చమ్మ,తుక్కాపురం గ్రామానికి చెందిన మహేశ్వరం సోని లు అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందారు. వారి మరణానికి సంతాపం తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 15000 రూపాయలు ప్రతి కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం బీఆర్ఎస్ గ్రామశాఖల ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,మాజీ పల్లెపహాడ్ మాజీ ఎంపీటీసీ సుంకరి పరశు



రాములు,తుక్కాపురం మాజీ సర్పంచ్ చిక్కి రవి,బాలనరసయ్య, బుచ్చిరెడ్డి,శ్రీధర్, నరేష్,యాట మధు,పల్లెర్ల బీఆర్ఎస్ పార్టీ శాఖ ఉపాధ్యక్షులు కన్నెబోయిన మహేష్,మాజీ ఉపాధ్యక్షులు దండు ప్రసన్న,మంగ శ్రీనివాస్,వెంకటరెడ్డి, కుమార్,జానీ, మేడి శ్రీనివాస్



స్వామి వస్తువుల నరేష్ విజయ్ దండు నవీన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**మోత్కూరు, జూన్ 8 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నాల్గవ రోజు ధ్వజస్తంభం, నవగ్రహాలు, వీరభద్రుడు, పార్వతి దేవి, కాలభైరవుడు, జంట నాగుల విగ్రహాలకు వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట లను చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పూజలలో బద్దం అశోక్ రెడ్డి-సింధుజ రెడ్డి, గుర్రం చైతన్య రెడ్డి, జయ స్వాతి, మెట్టు మంగేష్-నాగలక్ష్మి, సోలిపురం వెంకటరెడ్డి- సుగుణ దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ. ఐ.డీ.సీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ-నర్సింహ్మా రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, పట్టూరి అంజయ్య, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, జంజూరి






బిక్షపతి, గుండు శ్రీను నేత, మందుల సురేష్, కోల శ్రీను, వంగాల బాబు, కోల దినేష్, నర్సింహ్మా రెడ్డి, బుర్ర యాదయ్య, అన్నపు



నర్సింహ్మా, పట్టూరి శివ,, బైరు యాకస్వామి, గోడిశాల శ్రీను, పాలోజు శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి, ఎల్లమ్మ పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట,జూన్ 8 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో బొడ్రాయి పండుగ మరియు ఎల్లమ్మ పండుగల వార్షికోత్సవమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు చేసి గ్రామ దేవతల ఆశీస్సులు బోగారం గ్రామం పై ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ,గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, మాజీ సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, నాయకులు కోనూరు శ్రీనివాస్, జాడ సంతోష్, బొడ్డుపల్లి రాజు ,బొడ్డు అల్లయ్య ,ఆవుల శ్రీధర్ ,ఎడ్ల నరేందర్ రెడ్డి ,మేడి కృష్ణ, బత్తిని మహేష్, నేరటి స్వామి ,పంజాల నరేష్ ,కుక్కు సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిట్యాల బిజెపి మున్సిపాలిటీ నూతన కార్యవర్గ సమావేశం

**చిట్యాల రూరల్, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** చిట్యాల పట్టణ కేంద్రం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి గారు విచ్చేసి నరేంద్ర మోడీ గారు 11 సం పరిపాలన విజయావంతగా నిర్వహించడం జరిగింది మోడీ గారు భారత దేశ అభిరుద్ది కొరకు పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది అని తెలియజేసి ప్రతి బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలి పిలుపు నివ్వడం జరిగింది. అనంతరం మోడీ గారి పిలిపు మేరకు మొక్కలు నాటి ప్రతి వార్డ్ 11 మొక్కలు నాటి పర్యావరణని పరి రక్షించాలి తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు sc మోర్చా రాష్ట మాస శ్రీనివాస్ బీజేపీ కిసాన్



మోర్చా నాయకులు చికిలం మెట్ల అశోక్ బీజేపీ నాయుకులు బానుక ఉదయ్ బానుక సాగరిక బీజేపీ పట్టణ ప్రధాన కార్యదరలు కందటి చంద్ర రెడ్డి సుంచు శ్రీను ఉపాధ్యకులు ముక్కముల పరమేష్ కార్యదరి నల్ల మల్ల రెడ్డి బొక్క ధనుంజయ రెడ్డి కన్నెబోయన మురళి బూత్ అధ్యక్షులు దామరోజు నాగరాజు పాలకూరి వెంకటేష్ సిలివెరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు

### కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రానిస్తారు : వక్తలు

**నల్లగొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** క్రీస్తు పూర్వం 3400 సంవత్సరాల క్రితం భారత దేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన యుద్ధ కళ కరాటే అని, కళలలోనూ రానిస్తారని అన్నారు.

విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యార్థులుగా ఎదగడం ద్వారా అభ్యుదయ కర సమాజాన్ని నిర్మించ గలమన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు కరాటే, ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసికంగా పరిపక్వత చెందుతారన్నారు. ఆ విద్యార్థులే అన్ని రంగాల్లో వికసిస్తారని తెలిపారు. మా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో

జపాన్ కరాటే అసోసియేషన్ దక్షిణ భారత రాష్ట్రాల చీఫ్ ఎగ్జామినర్ సెన్సాయి ఆర్ సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ.. కరాటే ఒలంపిక్‌లో మరియు స్పోర్ట్స్ అథారిటీలో భాగం అయినందున విద్యార్థులకు ఉపయోగకరంగా ఉటుందని అన్నారు. కావున తల్లిదండ్రులందరు తమ పిల్లలను కరాటే శిక్షణకు పంపించాలని కోరారు. గతంలో నల్లగొండ, నకిరేకల్‌లో రాష్ట్రస్థాయి కరాటే









కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రానిస్తారని, దక్షిణ భారత జెకేఏ చీఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఎంవియన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

ఈ సంధర్భంగా మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, ఆరోగ్యంతో పాటుగా చదువులో రాణిస్తు, జీవన నైపున్యాలు పెంపొందించుకొని సకల గతంలో గ్రూప్ 2, ఎస్.ఐ, కానిస్టేబుల్ కోచింగ్ ఇచ్చి సలహాలు, సూచనలు చేసినామని గుర్తు చేశారు.

ఉచిత కరాటే శిక్షణను రెగ్యూలర్‌గా నిర్వహిస్తున్నామని ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించారని అన్నారు. దీనిని మరింత విస్తరించేందుకు ఎక్కువ మంది విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణను ఇప్పిస్తామన్నారు. ఉచితంగా నిర్వహిస్తున్న పోటి పరిక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు గ్రంధాలయం, స్టడీ హాల్‌ను ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు.

పోటీలను మరియు జనవరిలో అంతర్జాతీయ కరాటే పోటీలను హైదరాబాదులో నిర్వహించినట్లు గుర్తు చేశారు. అన్ని రకాల స్కూల్ గేమ్స్ లో భాగంగా కరాటే ఉంటుందన్నారు. అందుకే విద్యార్థులకు కరాటే కూడా ఒక క్రీడగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ కరాటే నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఎంవిఎన్ ట్రస్టు కార్యనిర్వహణ కార్యదర్శి పి నర్సిరెడ్డి, జెకెఏ జిల్లా అధ్యక్షులు కె.నగేష్, చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్ బృందం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.







## మంత్రివర్గ విస్తరణలో బడుగులకు అవకాశం కల్పించినందుకు సీఎం నిర్ణయం పట్ల హర్షం

### బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య

**మోత్కూరు, జూన్ 8 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వాకిటి శ్రీహరి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి తోపాటు,ఎస్టి సామాజిక వర్గానికి చెందిన జాటోతు రామచంద్రు నాయక్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు.. ఆదివారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా పార్టీ నమ్ముకొని పనిచేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థుల బయోడేటా ఆధారంగా మంత్రి పదవులు కేటాయించడంతోపాటు డిప్యూటీ స్పీకర్ అవకాశం కల్పించినందుకు ఆ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి , తదితరులు పాల్గోన్నారు.

## నేడు మోత్కూరులో భూభారతి రెవెన్యూ సదస్సు



**మోత్కూరు, జూన్ 8 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోనీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు భూభారతి రెవెన్యూ సదస్సును. నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.జ్యోతి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కోరారు.

## కొండగడపలో బడిబాట కార్యక్రమం

**మోత్కూరు, జూన్ 8 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6నుంచి 19 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మోత్కూరు మున్సిపల్ పరిధిలో కొండగడప గ్రామ పరిధిలోనీ వడ్డెర కాలనీ “లో మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో





విద్యార్థులు చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు, ప్రోల రాములు, ఏన్నారం సత్తయ్య , గూడెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**దేవరకొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** బి ఆర్ ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు నల్లమల్ల గువ్వల బాలరాజ్ చందంపేట పోలేపల్లి ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో వివాహ వేడుకకు హాజరైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల నాయకులు కొమ్ము ఉదయ్ కుమార్ అందుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణలో పాల్గొన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 8 (వార్తా వేదిక సూర్య):** మాదాపూర్ శిల్పకళా వేదికలో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ “ప్రజల కథే.. నా ఆత్మకథ” పుస్తకావిష్కరణలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. RNI: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**